# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 15 మే, 2026 | పేజీలు : 06


## సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకం



అభినందించిన కలెక్టర్ హైమావతి

ప్రజాపక్షం/ సిద్దిపేట

2

# కొనుగోలు, రవాణ ఆలస్యం కావొద్దు



### రైస్ మిల్లులలో అన్‌లోడ్ త్వరగా కావాలి

### జిల్లాలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**ప్రజాపక్షం/జనగామ :** ధాన్యం కొనుగోలు, రవాణా ఆలస్యం కావొద్దని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం రఘునాథ పల్లి మండలంలోని ఖిలాషాపురం, ఎర్రగట్టు తండా, మేకల గట్టు, నర్మెట మండలంలోని నర్మెట, వెల్దండా, జన గామ మండలంలోని పలు సెంటర్లను కలెక్టర్ పరిశీలిం చారు. ఇప్పటి వరకు ఎంత కొనుగోలు చేశారు, ఎంత లిఫ్ట్ చేశారు, హమాలీలు ఎంత మంది ఉన్నారు. సరిపడా గన్నీ బ్యాగ్‌లు ఉన్నాయా.లోడింగ్ ఎంత టైం తీసుకుంటుంది, ట్యాబ్ ఎంట్రీ ఎలా చేస్తున్నారు అంటు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తేమ శాతం రాగానే ఎలాంటి ఆలస్యం చేయకుండా కొను గోలు జరపాలన్నారు. ప్రతి కేంద్రానికి ఒక ట్రక్‌ని కేటా యించడం జరిగిందని, సరిపడా హమాలీలను పెట్టుకొని కొనుగోలు అయిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు తర లించాలన్నారు. మిల్లులకు వెల్లె ట్రక్‌లో కేంద్రానికి సంబం దించిన ఒకరిని కూడా పంపించి అక్కడ ధాన్యం త్వరగా అన్‌లోడ్ అయ్యేలా చూడాలన్నారు. ఎపిఎంఎస్ ఎప్పటికి అప్పుడు కొనుగోలు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయా లని, ప్రతి సెంటర్ నిర్వాహకులు ఏపిఎం, సిసిల బాధ్యత యుతంగా పని చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రవాణా అంశాల్లో వ్యవసాయ, రవాణ శాఖలు ప్రతి 10 సెంటర్లకు ఒకరు బాధ్యత తీసుకొని సందర్శించాలని, ఎప్పటికి అప్పుడు లారీలు పంపించాలన్నారు. మొక్క జొన్న కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడొద్దని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరే ట్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిఇసి మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ గన్నీ బ్యాగుల సమస్య లేకుండా చూడా లన, రవాణ సదుపాయాలపై మార్క్‌ఫెడ్ అధికారులు స్పందించాలన్నారు. పంట దిగుబడి అధికంగా వచ్చే కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలు సమకూర్చాలన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరం చారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీఏఓ అంబికాసోని, ఆత్మ డిపిడిఇ విజ యశ్రీ, డిసిఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అద నపు డిఆర్‌డిఓ నూరుద్దీన్ పాల్గొన్నారు.

### దేవాదుల భూ సేకరణ వేగంగా చేయాలి

దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూ సేకరణ వేగవం తంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. భూసేకరణపై అధికారులలో కలెక్టరేట్ నందు సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న యూనిట్లకు పెగ్ మార్కింగ్, సబ్ డివిజన్ రికార్డ్ త్వరగా చేయాలన, ఎడి ల్యాండ్ అండ్ సర్వేని ఆదేశించారు. దేవాదులకు ఎస్‌డి ఆర్ పూర్త అయిన యూనట్‌లకు ప్రిలిమినరి నోటిఫికేషన్ ఇవ్వాలని, యూనిట 2,ఎస్‌డిసి తెలిపారు. భూ సేకరణ సంబందించిన ప్రోజల్స్ జయో ట్యాగింగ్ చేసి ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రాజు, ఇరిగేషన్ ఎస్ఇ సీతారామ్, ల్యాండ్ అండ్ సర్వే ఎడి మన్యం కొండా, భూ సేకరణ సెక్షన్ సూపరిం డెంట్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు.. ప్రక్రియ వేగవంతం

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
జిల్లాలో రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ
తహసీల్దార్లు, ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగింత



2

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ధాన్యం కొ నుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయా లని, ధాన్యం రవాణాకు సరిపడా లారీలు, లోడింగ్‌కు హమాలీలను సిద్దంగా ఉంచుకో వాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురు వారం వరి ధాన్యం, మక్క జొన్న కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ, రైస్ మిల్లులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లుకు మక్కజొన్న, ధాన్యం కొను గోళ్ల నిర్వహణలో ప్రత్యేక అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించారు. క్షేత్ర స్థాయిలో ఆకస్మిక పర్యటనలు నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు,అదనపు హమాలీల నియమించి, అదనపు వాహనాలు ట్రాక్టర్స్, డీసీఎం, ఇతర వాహన సదుపాయాల ద్వారా ధాన్యాన్ని తర లించేందుకు చర్యలు చేపట్టారు. నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని మణికంఠ రైస్ టెండర్స్ (రైస్ మిల్లును)

# తప్పులను కప్పి పుచ్చుకోవడానికే బండి సంజయ్ ప్రయత్నం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చు కోవడానికి పవిత్రమైన దేవుళ్ల పేర్లు, మత భావోద్వేగాలను ఉపయోగించడం అత్యంత దురదృష్ట కరమని మండిపడ్డారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సామాన్యులకు ఒక న్యాయం – కేంద్ర మంత్రుల కుటుంబాలకు మరో న్యాయం అన్న పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సహించ దని స్పష్టం చేశారు.బండి భగీరథ్ తప్పు చేయకపోతే విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించిన ఎమ్మెల్యే నాయిని, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి

2

# మనోహరాబాద్ పోలీస్ స్టేషన్.. తనిఖీ చేసిన: డిఎస్‌పి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ గురువారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి పలు ముఖ్యమైన సూచన లు చేశారు. ముఖ్యంగా అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల సంఖ్యను తగ్గించాలన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన : చెన్నకేశవులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** హైదరాబాద్ నార్సింగ్‌లోని పిఆర్ఎస్ గార్డెన్‌లో సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి కామ్రేడ్ కోసల రమేష్ లాల్ కుమార్ లావణ్య నందకుమార్‌ల వివాహా వేడుక ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఆశీర్వదించారు. వివాహా వేడుకలో సిపిఐ, కార్మిక సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక విలువలు, కుటుంబ బంధాలు మరింత బలపడేలా కొత్త జీవితాన్ని ఆదర్శంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

## రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనోత్పత్తిపై అవగాహన

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం చిన్న కోర్పోలు గ్రామంలో రైతు అంబాల రాంగోపాల్ వ్యవసాయ క్షేత్రంలో వరి రకం కెఎన్ఎం...1638 బ్రీడర్ విత్తనం నుండి ఫౌండేషన్ విత్తన ఉత్పత్తిపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు స్వయంగా విత్తనాలు తయారు చేసుకొని సాగు చేస్తే సరైన సమయంలో నారు వేయడం, తక్కువ పెట్టుబడిత అధిక ప్రయోజనం పొందడం సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బానోతు భద్రు, ఆత్మకూరి సారంగం, శ్రీనివాస్, కర్ర వెంకట రెడ్డి, కొయ్యడ యాకయ్య, పులి శ్రీనివాస్, పిట్టల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్య నిర్బంధాన్ని ప్రశ్నించిన హక్కుల నేత రాములు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజలపై రాజ్య చేసే అకృత్యాలను హక్కుల ఉల్లంఘనను ప్రశ్నించి ఎదిరించి నిలబడ్డ ప్రజల మనిషి డాక్టర్ బుర్ర రాములు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఖిలా వరంగల్ కోట సెంటర్‌లో మానవ హక్కుల నేత డాక్టర్ బుర్ర రాములు 15వ యాది సభను జిల్లా హక్కుల నేతలు ప్రజాస్వామికవాదులు వివిధ ప్రజా సఘాల నాయకులు ఘనంగా జరిపారు. ముందుగా బుర్ర రాములు చిత్రపటానికి ఆయన కుటుంబ సభ్యులు, ప్రజా సఘాల నాయకులు పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమానికి మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వర రావు అధ్యక్షతన వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కడారి భోగేశ్వర్, ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ బుర్ర రాములు కూతురు జన మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు పాలకుర్తి సత్య, సాదు రాజేష్, పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు మాట్లాడారు. డాక్టర్ బుర్ర రాములు విద్యార్థి దశ నుండే ప్రగతిశీల భావాలు కలిగి విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణానికి కృషి చేశాడని అదే క్రమంలో కాకతీయ యూనివర్సిటీలో లెక్చరర్‌గా పనిచేస్తూ పౌర, మానవ హక్కుల సంఘాలలో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న హక్కుల ఉల్లంఘనను ప్రశ్నించేవాడని అన్నారు.

# తప్పులను కప్పి పుచ్చుకోవడానికే బండి సంజయ్ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబడిన వర్గాల పేరును తెరపైకి తీసుకురావడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజల దృష్టిని అసలు అంశాల నుంచి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అభివృద్ధిలో పూర్తిగా విఫలమైన భారతీయ జనతా పార్టీ, మతాలు – కులాలు – ప్రాంతాల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఎమ్మెల్యే నాయిని విమర్శించారు. దేశం నుంచి తెలంగాణ రాష్ట్రం వరకు చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలని, ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ ఎనిమిది మంది లోక్‌సభ సభ్యులు ఈ అంశంపై నోరు మెదపకపోవడం వెనుక పార్టీ వైఖరి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.తప్పు చేసి "జై శ్రీరామ్" అంటే మాఫీ లభించే పరిస్థితిని భారతీయ జనతా పార్టీ తీసుకొచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే నాయిని, రాజకీయ స్వలాభాల కోసం దేవుళ్లను అడ్డుపెట్టుకుని వ్యవహరించడం హిందూ ధర్మానికే అవమానమన్నారు. తాము ప్రతిరోజూ రామనామ స్మరణతో రోజును ప్రారంభిస్తామని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం ఏనాడూ దేవుడి పేరును ఉపయోగించలేదని స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీకి నిజంగా దేవుళ్లపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలోని ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను వెల్లడించాలని ఎమ్మెల్యే నాయిని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో భద్రాచలం టెంపుల్ , బాసర టెంపుల్ , వేములవాడ టెంపుల్ , సమ్మక్క సారాలమ్మ జాతర వంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గుర్తు చేశారు.గత పదేళ్లలో కలిసి పాలించిన భారతీయ జనతా పార్టీ – భారత రాష్ట్ర సమితి పార్టీలు తెలంగాణలో ఒక్క ఆలయాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే నాయిని, యాదాద్రి టెంపుల్ అభివృద్ధి పేరుతో జరిగిన భూ వ్యవహారాలు తెలంగాణ ప్రజలకు బాగా తెలుసన్నారు. అభివృద్ధి చేయకుండా మత రాజకీయాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీ నాయకులు అనవసర వివాదాలను సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే నాయిని ఆరోపించారు. గడిచిన పదేళ్లలో గుడులు, మసీదులు, చర్చిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంత నిధులు కేటాయించిందో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల మన్ననలు పొందాలంటే అభివృద్ధితో ముందుకు రావాలని, మత విద్వేషాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులకు సూచించారు.

# ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు ఇవ్వాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు షాద సరితా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వేం నరేందర్‌రెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి మాజీ సలహాదారులు, రాజ్యసభ సభ్యులు, మానుకోట మాజీ ఎంఎల్‌ఏ వేం నరేందర్ రెడ్డిని వారి స్వగ్రామం అర్పనపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యమకారుల ప్రతినిధి శాద సరితారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యకారులను గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యకారులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం తమలో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు కల్పిస్తున్న గుర్తింపు, సంక్షేమ పథకాల మాదిరిగా తెలంగాణలో కూడా ఉద్యమకారులను అధికారికంగా గుర్తించి నెలకు రూ.25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, ప్రత్యేక గుర్తింపు కార్డులు, ఇతర రాయితీలు కల్పించాలని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాదిగా నిలిచిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గౌరవించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## నెక్కొండలో బడిబాట

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం నిర్వహించిన బడిబాట ర్యాలీలో మండల విద్యాధికారి భూక్య రవికుమార్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు రోజులు కోడిగుడ్లు, ఉచిత యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు రమేష్, సురేందర్ రెడ్డి, ఇమ్మానియేల్, ఐలయ్య, బిక్షపతి, బద్రు, రాజేందర్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**ప్రజాపక్షం/రాయపర్తి:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తిర్చిదిద్దుతుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ జీవితాన్ని కొనసాగించడానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని అన్నారు. నైతిక విలువల పెంపొందించే విధంగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే ఉన్నత చదువులకు ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఉన్నత విద్యతో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, మూడు జతల స్కూల్ యూనిఫాం, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం, వారానికి మూడు ఉడికించిన కోడిగుడ్లు, రాగిజావ, అల్పాహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌పి బి శర్మ, బి ఉప్పలయ్య, ప్రవీణ్ రెడ్డి, రోజా రాణి, సురేందర్, శ్రీనివాస్, సంధ్య, స్వప్న, సిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్



**ప్రజాపక్షం / జనగామ :** విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వయింస్తున్నట్లు జిల్లా కలెక్టర సందీప్‌కుమార్ ఝా తెలిపారు. గురువారం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. జిల్లాలో విద్యావారోత్సవాల సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలు ఉత్సాహబరింతగా సాగుతున్నాయన్నారు. జిల్లాలోని 12కెజిబివిల బాలికల కోసం జిల్లా స్థాయి సమ్మర్ క్యాంప్‌లు నిర్వయిస్తున్నామన్నారు. విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వయిస్తుండగా సమ్మర్ క్యాంప్‌లో 82 మంది బాలికలు ఉన్నారని, వారిలో ప్రతిభను వెలికి తీయడం కోసం క్లాసిక్ డ్యాన్స్, క్లాసికల్ సింగిల్, యోగా కబడ్డీ, క్రికెట్, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీస్, పేయింటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమ్మర్ క్యాంప్‌లో 7,8వ తరగతి బాలికలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. బాలికలకు జిల్లా స్థాయి సమ్మర్ క్యాంప్ బచ్చన్నపేటలో జరుగుతుండగా ఎస్‌ఓలు బాధ్యతగా పనిచేస్తున్నారన్నారు. బచ్చన్నపేట కెజిబివితో పాటు జనగామ పట్టణంలోని ధర్మకంచ బాలురకు సమ్మర్ క్యాంప్ నిర్వయించడం జరుగుతుందన్నారు. ఇందులో 50 మంది ఉన్నారని తెలిపారు. అదే విధంగా విద్యావారోత్సవాల్లో భాగంగా ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వయించడం జరిగిందన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

మునిగలవీడు, నెల్లికుదురు గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు.రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు.నెల్లికుదురు నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.లారీలోడింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి కొనుగోలు వరి ధాన్యం, మక్క జొన్న కేంద్రానికి అన్ని విభాగాలకు సంబంధించి ఒక డెడికేషన్ అధికారి నియమించారు,ఇప్పటికే రైస్ మిల్లర్లు, వాహనాల కాంట్రాక్టర్స్, పోలీస్, రెవెన్యూ ,వ్యవసాయ, పౌరసరఫరాల, రవాణా, అన్ని సంబంధిత శాఖలతో సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ ఎక్కడ లోపాలు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది.ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి జి.మరియన్న, డిసిఓ వెంకటేశ్వర్లు, డిసిఎంఓ రమేష్, డిఎంసిఎస్ నరసింహారావు, ఎంఎస్ఓ, తహసీల్దార్, ఎంఏఓ, ఎంఇఓలు, పిఏసిఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రూప్ 1 సాధించి ప్రస్తుతం డిఎస్పీలుగా శిక్షణ పొందుతున్న సిద్దిపేట జిల్లాకు ముగ్గురు యువకులు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతిని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించారు. గ్రూపు 1ఫలితాల్లో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు గంగాపూర్‌కు గ్రామానికి చెందిన నరిగేస్వామి సిద్దిపేట పట్టణానికి చెందిన మనీష్, అఖిల్ ముగ్గురు డిఎస్పీ పోస్టులకు ఎంపికైనారు. ప్రస్తుతం వారు తమ శిక్షణ కాలంలో ఉండగా జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా కలెక్టర్ వారితో కాసేపు ముచ్చటించారు. గ్రామీణ,పట్టణ నేపథ్యం నుండి వచ్చిన అత్యున్నతమైన పోలీసు అధికారి పోస్టులకు ఎంపికైన వారిని ప్రత్యేకంగా అభినందించారు. మీరు సాధించిన విజయం జిల్లాలో ఎంతో మంది నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు.

## మహత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ శంకుస్థాపన

**ప్రజాపక్షం, కమలాపూర్‌:** కమలాపూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు పూలే విగ్రహ స్థాపన కమిటి అధ్యక్షులు డాక్టర్ మౌటం కుమారస్వామి అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నవీన్, ఎస్ఐలు మధు, దిలీప్, టిపిసిసి ఓబిసి కో ఆర్డినేటర్ తౌటం రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మహత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గా అభ్యున్నతికి చేసిన సేవను గురించి స్మరించారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పోడే టి బిక్షపతి, పరుశురాములు, గూడెపు మొగిలయ్య, మిట్టపల్లి సుభాష్, నరసింహ రెడ్డి, సమ్మిరెడ్డి, శనిగరం సమ్మయ్య, పుల్ల శోభన్, గంధసిరి అనిల్, జన్ను బిక్షపతి, చేరాల రోహిత్, కొత్తూరు ఇంద్రసేన, ఆడెపు శ్రీకా ంత్, పుల్ల కొమురయ్య, యుగంధర్, పైసా శరత్, వంశీ, కొండ రమేష్, వార్డు మెంబర్లు మార్క అశోక్, మల్లారెడ్డి, పుల శ్రీనివాస్, రామ్‌శెట్టి అంజయ్య, పుల్ల ఐలయ్య, ఆవునూరు తిరుపతి, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సాహిత్య, కళాత్మక సదస్సు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం హంటర్ రోడ్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో సాహిత్య, కళాత్మక నదస్సు నిర్వహిస్తున్నామని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభానంతరం విశ్వవిద్యాలయ పరిశోదక విద్యార్థులచే పత్రసమర్పణలు, ముగిం పు నభలో సర్టిఫికేట్ ప్రదానోత్సవం జరుగుతుందని డాక్టర్ గడ్డం వెంకన్న తెలిపారు.

## డీజిల్ పెట్రోల్ వద్దు.. బ్యాటరీ సోలార్ ముద్దు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడు ఆధారపడవద్దని,ఇతర దేశాల మీద ఆధారపడవద్దని, ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ యొక్క ఎఫెక్ట్ భారతదేశ మీద కూడా పడుతుందని దాని ద్వారా సమర్లు విజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు టైముకు అందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం ఇది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచాలని ఆయన కోరారు. పెట్రోల్ డీజిల్ ని ఆదా చేయాలని, పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పదని, దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని, అలాగాక ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు వారి సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు. వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు నడవాలని, రాజనాల స్వేరి కోరారు.

# ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ బడుల్లోనే సాధ్యం!



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్‌:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలే సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని, ఎటువంటి ఒత్తిడికి లోను కానటువంటి విద్య ప్రభుత్వ విద్య సంస్థలలోనే సాధ్యమని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. కృష్ణాకాలనీ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో జరిగిన ప్రజాపాలన...ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న విద్యా వారోత్సవాలలో నేడు జరిగిన బడిబాట ర్యాలీ, తల్లిదండ్రుల టీచర్ల సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ పాఠశాల నుండి జిల్లా మొదటి ర్యాంక స్టేట్ రెండవ ర్యాంక్ సాధించడం జిల్లాకే గర్వకారణమని, అందుకు కారకులైన విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులను ప్రశంసించారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సమగ్ర విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా మెడికల్ , ఆరోగ్య శాఖాధికారి సాంబశివరావు, పారా మెడికల్ కోర్సు చేస్తున్న విద్యార్థినులకు కెరీస్ గైడెన్స్ ఇచ్చారు. సభాధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీర ఉపేందర్ మాట్లాడుతూ బడి షిఫ్ట్ పద్ధతిలో నడిచినా సరే ఇంతటి ఫలితాలను సాధించడం మా ఉపాధ్యాయుల, విద్యార్థుల కృషి, అంకితభావమేనని, రాబోయే సంవత్సరం మరిన్ని మెరుగైన ఫలితాలను సాధిస్తామని చెప్పారు. అనంతరం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస శర్మ తమ ప్రసంగంలో లెక్చరర్ల, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సందీప్ కుమార్, డాక్టర్ మస్నా వెంకటేశ్వర్లు, గందె రమేష్, భవాని, సదాలక్ష్మి, రాజేష్, చింతం నాగరాజు, లెక్చరర్లు రమణా రెడ్డి, ప్రవళిక, సంగీత, శ్వేత, తదితరులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెపి నేతల కుటుంబాలకు చట్టాలు వర్తించవా?

### బండి భగీరథపై పోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి
### మైనర్ బాలికపై హత్యాచార ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నాలు ఆపాలి



**ప్రజాపక్షం / నర్సంపేట :** బిజెపి నేతల కుటుంబాలకు చట్టాలు వర్తించవాని, బండి భగీరథపై పోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని మైనర్ బాలికపై హత్యాచార ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నాలు ఆపాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల.రాగసుధ, అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేషలు అన్నారు. ఎఐఎఫ్‌డిడబ్ల్యూ, ఏఐఎఫ్‌డీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గణిపాక బిందు అధ్యక్షతన గురువారం నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో జరిగింది. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ 17 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ పేరు వెలుగులోకి రావడం అత్యంత దిగ్భ్రాంతికరమని, ఆందోళనకరమని, మహిళల భద్రత, బేటీ బచావో అంటూ నిత్యం ఉపన్యాసాలు ఇచ్చే బిజెపి నాయకుల అసలు ముఖం మరోసారి బయటపడిందన్నారు. ఒక మైనర్ బాలిక జీవితాన్ని నాశనం చేసిన ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో కేసును బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు ప్రజల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయని, సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి అయితే ఇప్పటికి అరెస్టులు, మీడియా ట్రయల్స్ జరిగేవని, కానీ అధికార పార్టీకి చెందిన నేత కుటుంబం కావడంతో చట్టం నిద్రపోతుందా అని వారు ప్రశ్నించారు. మైనర్ బాలికపై జరిగిన ఈ దారుణ ఘటన కేవలం ఒక కుటుంబానికి సంబంధించినది కాదని, ఇది సమాజంలోని ప్రతి మహిళ భద్రతకు సంబంధించిన ప్రశ్న అని, మహిళలపై, బాలికలపై నేరాలు పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యల కంటే రాజకీయ పరిరక్షణకే ప్రాధాన్యం ఇస్తున్నాయని అన్నారు. ఈ ఘటనపై వెంటనే పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేయాలని, నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, కేసు దర్యాప్తును హైకోర్టు పర్యవేక్షణలో నిర్వహించాలని, రాజకీయ ఒత్తిళ్లు, పోలీసు జోక్యాలను పూర్తిగా అడ్డుకోవాలన్నారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే బిజెపి నాయకత్వం ఈ ఘటనపై ఎందుకు మౌనం వహిస్తోందో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, నేరస్తుడు ఎవరి కుమారుడైనా చట్టం ముందు సమానమే అన్న నమ్మకం నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మహిళా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థి, యువజన సంఘాలు ఈ ఘటనపై ఐక్యంగా పోరాడి బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాయన్నారు. ఈ సమావేశంలో గజ్జి అరుణ, గణిపాక శారద, సింధు, అంజలి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



**ప్రజాపక్షం / నర్సంపేట :** నీట్ యూజీ2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగాజిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ లు మాట్లాడుతూ నీట్ యూజీ2026 నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌టీఏ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, గతంలో జరిగిన పేపర్ లీకేజీల నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని ఆరోపించారు. లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అసలు సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాట అఖిల్, దేవోజు హేమంత్, మెరుగు శ్రీకాంత్, దేశి సాయి పటేల్, భూక్య సుధీర్ రాథోడ్, కొత్తగట్టు ప్రశాంత్, పడిదల సాకేత్ రావు, చీకటి శివమణి, కీసరి భార్గవ్, కేశెట్టి పవన్, గోల్కొండ వంశీ, చేరుపెల్లి అభినవ్, బాణాల శాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వాగ్దానాలు నీటి మీది రాతలేనా? వ్యవసాయ కూలీలను పట్టించుకోరా?

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం / వరంగల్ :** ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లు కావస్తున్న అమలు జరపక పోవడంతో ఆ హామీలన్నీ నీటి మీది రాతలైనాయని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఆరోపించారు. రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏటా 12 వేల రూపాయలు వారి ఖాతాలలో వేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రెండున్నర ఏళ్లుగా లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం ఇంకెన్నడు చేస్తారని ప్రశ్నించారు. చేయూత పెన్షన్ రూ. 4 వేలకు పెంమతామని ,దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామని , అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు. వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, వికలాంగులు నిత్యవసర వస్తువులు ధరలు అంతులేకుండా పెరిగి ఆర్థికంగ అనేక ఇబ్బందులు పడుతూ పెన్షన్ డబ్బులు ఎప్పుడు పెంచి ఇస్తారా అని ఎదురుచూస్తున్నారన్నారు. అర్హత కలిగిన లక్షలాది మంది చేయూత పథకం కోసం అనేకసార్లు దరఖాస్తులు పెట్టి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగే లాగా తిరిగి తిరిగి వేసారి పోతున్నారని, వారు పడుతున్న బాధలు వర్ణణాతీతమన్నారు. చేనేత, కల్లు గీత కార్మికులకు ఇస్తున్న విధంగా 50 సంవత్సరాలు నిండిన మత్స్య, రజక, నాయి బ్రాహ్మణ, గొల్ల, కురుమ, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, కంచరి, మేదరి, తదితర చేతి వృత్తిదారులందరికీ పెన్షన్ ఇస్తామని చేసిన వాగ్దానాన్ని అమలుకై వారు ఇంకెంతకాలం నిరీక్షించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని వ్యవసాయ కార్మికులకు బడుగు బలహీన వర్గాలకు చేతి వృత్తుల వారికి చేసిన హామీలను తక్షణమే అమలు జరపాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుల ఎన్నికల హామీల అమలుకై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు .

## డబ్బులు వృదా చేయవద్దు.. ప్రభుత్వ పాఠశాల బోధనయే బెస్ట్

**ప్రజాపక్షం/కమలాపూర్‌:** ప్రతి ఒక్కరు ప్రైవేట్ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన అందుతుందని నమ్మి లక్షల రూపాయల డబ్బును వృథా చేస్తున్న తల్లిదండ్రులు ఇకనైనా మేలుకోని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని గ్రహించాలని మండలంలోని మాదన్నపేట గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ అన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి నగేష్, గ్రామస్థులు, పుర ప్రముఖులు కలిసి ప్రొ. జయశంకర్ బడిబాటలో భాగంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో భాగంగా మాదన్నపేట గ్రామంలో నిర్వహిస్తున్న 100 రోజుల పనికి ఆహార పథకం నిర్వహిస్తున్న ప్రదేశం వద్దకు వెళ్ళి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచవలెనని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధన నిర్వహిస్తున్నారని అన్నారు. ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని, పదవ తరగతిలో 100 శాతం రిజల్ట్ తీసుకురావడం జరిగిందని, ఉపాధ్యాయులు గుణాత్మకమైన విద్యాబోదన చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న గంగు ప్రభాకర్ రావుని గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ... విద్యార్థులకు గుణాత్మకమైనతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా విద్యాబోధన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, అమ్మ దర్శకుడు కమిటి సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన

మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీ పురం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజీస్ 20, లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గృహ ప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని గురువారం ప్రారంభించి గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొల్లె భాస్కర్, యూత్ అధ్యక్షులు బోట నగేష్, మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా, లక్ష్మీ పురం గ్రామపంచాయతీ సర్పంచ్ అగ్గు రోజావెంకటేష్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కాటారం;**మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద గురువారం మహానీయులుత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహానీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జనగామ కరుణాకర్ మాట్లాడుతూ బారత దేశ చరిత్రలో ధైర్య సహాసాలకు ప్రతీకగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నిలిచిన మహానీయుడని అన్నారు.మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంభోజీ మహారాజ్చిన్ననాటి నుండి యుద్ధ విద్య,గుర్రపు స్వారీ,ఖడ్గ విద్యలో ప్రావీణ్యం పొందడమే కాకుండా సంస్కృతం,హిందీ భాషలలో పాండిత్యం కలిగినవారని అన్నారు.ఆయన తన పాలనలో సామ్రాజ్యాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దారని అన్నారు.యుద్ధాలలో వీరోచిన పోరాటానికి దేశం,ధర్మం కోసం చివరి వరకు పోరాడిన ఆయన శత్రువుల బెదిరింపులకు తలొగ్గలేదని అన్నారు.ఛత్రపతి శివాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దేవభక్తివంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పంతకాని సమ్మయ్య,అక్కపాక మల్లయ్య,పవిత్రం శ్రీనివాస్,,కొట్టె శంకరయ్య,దబ్బెట వంకటస్వామి,కుమ్మరి అశోక్,కొట్టె సతీష్,రామిళ్ల కిరణ్,ఆత్మకూరి కుమార్యాదవ్,మద్ది నవీన్,గోనె మహేష్,ఎస్కె సలీం, పాల్గొన్నారు.

# విద్యుత్ నగర్ పార్కు స్థలాన్ని కాపాడాలి!

భూకబ్జాదారుల ప్రయత్నాలను అడ్డుకోవాలని కాలనీవాసుల విజ్ఞప్తి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ నగరంలోని 49, 50 డివిజన్ల పరిధిలో ఉన్న విద్యుత్ నగర్ కాలనీలో సుమారు 2000 గజాల పార్కు స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు గురువారం జేసీబీల సహాయంతో చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నించిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. కాలనీవాసుల సమాచారం ప్రకారం పార్కు స్థలంగా కేటాయించిన డిపి నెంబర్ 970/1, 970 బై ఏ తేదీ12.8.1992 కూడా లేఅవుట్ అనుమతి ఇచ్చింది. ఈ భూమిపై కొంతకాలంగా కన్నేసిన కబ్జాదారులు అకస్మాత్తుగా యంత్రాలతో ప్రవేశించి భూమిని చదును చేయడం ప్రారంభించారు. ఈ విషయంపై స్థానికులు ప్రశ్నించగా "ఈ స్థలం మాదే, మాకు సంబంధిత పత్రాలు ఉన్నాయి" అంటూ దౌర్జన్యంగా వ్యవహరిస్తూ ఆక్రమణ చర్యలకు పాల్పడినట్లు కాలనీ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆరోపిస్తున్నారు. గతంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ స్థలానికి రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు గుంతలు తవ్వి పనులను మధ్యలోనే నిలిపివేయడంతో స్థలం నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు తెలిపారు. అదే అదనుగా భావించిన భూకబ్జాదారులు ఇప్పుడు పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సుబే దారి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని భూకబ్జాదారులను అక్కడి నుండి వెళ్లగొట్టారు. ఈ స్థలంపై ఇరు వర్గాలు రుజువులు చూపించాలని. అప్పటి వరకు ఇక్కడ ఎవరు ఉండదని ఇది పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోని భూమి అని పోలీసులు ఆక్రమణకు పాల్పడే వ్యక్తులను పంపించారు.విద్యుత్ నగర్ కాలనీలో పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఉపయోగపడే ఏకైక పార్కు స్థలాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకోవాలని, పార్కు స్థలానికి పూర్తి స్థాయిలో ప్రహరీ గోడ నిర్మించాలని, హరితహారం కింద మొక్కలు నాటి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# హాకా ఎరువుల సెంటర్ ప్రారంభం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకె హాకా రసాయన ఎరువుల సెంటర్లో ఏరువులు అందుబాటులో ఉంటాయని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మండలంలోని ఏలేటి రామయ్యపల్లి గ్రామంలో గురువారం మర్రి వెంకటేష్ హాకా రసాయన ఎరువుల సెంటర్ ను నూతనంగా ఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై హక సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వ్యాపారాలు ప్రారంభం కావడం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ప్రజలకు అవసరమైన సేవలు గ్రామాలలోనే అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.స్వయం ఉపాధి వైపు యువత ముందుకు రావాలని ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.హక షాప్ ఏర్పాటు చేసుకున్న యజమాని వెంకటేశ్ ని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.మండలంలోని బాలమురుగన్ పత్తి మిల్లులో రైతులకు సంబంధించిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేసి అందులో నిలువలు చేస్తున్న క్రమంలో ఎలాంటి అవకతకాలు చోటు చేసుకోకూడదని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే జిఎస్ ఆర్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో మక్కా రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని కాంటాలు సాఫీగా జరగాలని రైతులు ఎవరు అధర్య పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య,చిలుకల రాయకొంరు,కట్కూరి నరేందర్,గంగాధర్ రాజు, సర్పంచ్ కొడారి అశోక్,కాంగ్రెస్ నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ల్యాండ్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, అటవీ తదితర శాఖల అధికారులతో బల్క్ ల్యాండ్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బల్క్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి సమగ్ర సర్వే నిర్వహించి త్వరితగతిన నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. అనేక సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అర్హులకు పట్టాలు అందించడం ద్వారా వారికి భూ హక్కులు లభించి, సామాజిక మరియు ఆర్థిక భద్రత పెరుగుతుందని తెలిపారు. ఇందు కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, భూములపై సమగ్ర సర్వే చేపట్టి, అర్హుల వివరాలను ఖచ్చితంగా గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, పారదర్శకంగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## జిల్లా కలెక్టర్‌కు సరస్వతీ పుష్కరాల ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ నెల 21 నుండి జూన్ 1వరకు జరుగనున్న సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆలయ ఈఓ మహేష్ ఆహ్వానం పలికారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆలయ ఈఓ మహేష్, మర్యాదపూర్వకంగా కలిసి అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రికను కలెక్టర్ కు అందజేసారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని సాయిబాబా మందిరంలో గురువారం నిర్వహించిన ఉచిత కిడ్నీ మరియు యూరాలజీ వైద్య శిబిరానికి భక్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ మధ్యకాలంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ శరణ్య ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బి.వి. రెడ్డి , డాక్టర్ పూర్ణ, సిబ్బంది రాకేష్ ,రజిని శృతి, గౌరీ ,పవన్ కళ్యాణ్ పాల్గొని భక్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. కిడ్నీ సమస్యలు, మూత్ర సంబంధిత ఇబ్బందులు, రాళ్లు, నడుము నొప్పి వంటి సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, వెయ్యిగండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 60 మంది భక్తులను పరీక్షించి తగిన వైద్య సూచనలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచించారు. ఉచిత వైద్య సేవలు అందించిన శ్రీ శరణ్య ఆసుపత్రి వైద్య బృందాన్ని మందిర నిర్వాహకులు అభినందించారు.

## కేయూలో మానసిక.. ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కోసం "మానసిక ఆరోగ్యం"పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. సానుకూల వాతావరణాన్ని ఏర్పరుచుకోవడం, ప్రామాణిక గ్రంథాలను చదవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మానసిక దృఢత్వం పెంపొందుతుందని తెలిపారు. సైకాలజీ విభాగ అధ్యాపకులు డాక్టర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమలోని అంతర్గత సామర్థ్యాలను గుర్తించి, జీవిత లక్ష్యాల సాధనకు స్పష్టమైన దిశను ఏర్పరుచుకోవాలని అన్నారు. వ్యక్తిత్వ వికాసంలో ప్రవర్తన, వైఖరి, సామాజీకరణ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సామాజీకరణ అనేది వ్యక్తి సమాజంలో సమర్థవంతంగా జీవించేందుకు అవసరమైన విలువలు, ప్రవర్తనా నియమాలు, ఆచారాలు, సామాజిక నైపుణ్యాలను నేర్చుకునే నిరంతర ప్రక్రియ అని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మానసిక ఆరోగ్యానికి సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకొని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలను మరింత తరచుగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగాధిపతి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా వాడకాన్ని తగ్గించి.. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి

**ప్రజాపక్షం, కమలాపూర్:** వ్యవసాయ కళాశాల, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో వానకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త రాంబాబు మాట్లాడుతూ... యూరియా వాడకాన్ని తగ్గించడం, అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం ఎంతో ప్రాముఖ్యమన్నారు. పచ్చిరొట్ట ఎరువులు ప్రాధాన్యం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేయడానికి ఉపయోగించే పరిజ్ఞానాన్ని, పంట మార్పిడి యొక్క ప్రాముఖ్య పై అవగాహన కల్పించారు. అనంతరం కమలాపూర్ మండల వ్యవసాయ అధికారి వేణు మాట్లాడుతూ... ఎరువుల యాజమాన్యం, నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జనుము, జీలుగా విత్తన లభ్యత రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే సబ్సిడీల గురించి వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవిందర్, మార్కెట్ డైరెక్టర్, సెక్రటరి యాకయ్య, ఏఈవో రహిం, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ నగేష్



**ప్రజాపక్షం/రామాయంపేట:** జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని కాట్రియాల, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ఇప్పటి వరకు ధాన్యం ఎంత వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు. ఎంతమంది హమాలీలు ఉన్నారు, సరిపడా గన్నీ సంచులు, టార్పాలిన్‌లు ఉన్నాయా, లారీల లోడింగ్, అన్‌లోడింగ్, ట్యాబ్ ఎంట్రీ ఎలా చేస్తున్నారు అనే విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలని సూచించారు. మిల్‌కి వెళ్లే ట్రక్‌లో కేంద్రానికి సంబంధించిన వ్యక్తిని పంపించి అన్‌లోడ్ త్వరగా అయ్యేలా చూసుకోవాలన్నారు. ఓపిఎంలో ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. సివిల్ సప్లై, కోపరేటివ్, వ్యవసాయ, రవాణ తదితర శాఖల అధికారులు ప్రతి సెంటర్‌ను సందర్శించాలన్నారు. అనంతరం అక్కన్నపేట గోదామును సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఆయా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని 3, 4, 5, 10 వార్డులలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను ఇజం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, కౌన్సిలర్ సుధీర్ గౌడ్, నాయకులు ఇలియాజ్, దావూద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం**

**వెల్దుర్తి:** సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రూ. 5,36,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అలాగే వెల్దుర్తిలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నంబూద్రి గుప్తా, నరసింహారెడ్డి జగ్గా శంకర్ గౌడ్, శేఖర్ గౌడ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటిలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగిరాములు



**ప్రజాపక్షం/రామాయంపేట:** మున్సిపాలిటిలో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగిరాములు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన రూ.కోటి 60లక్షల అవినీతిపై చర్యలు తీసుకోకముందే మరో రూ.30లక్షల అవినీతి జరుగడం సిగ్గుచేటన్నారు. తప్పు చేసిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. దుర్వినియోగం అయిన నిధులను వెంటనే రికవరీ చేయాలన్నారు. అనంతరం బీజేపీ అధ్వర్యంలో కోమటిపల్లిలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని లేనిచో బిజెపి ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శంకర్‌గౌడ్, చింతల శేఖర్, బానుచందర్, దోమకొండ రాములు, బాసం అనిల్, యాదగిరి, సంతోష్, వెల్ముల రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం




**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా గురువారం స్థానిక బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం తాహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ మద్దూరి సౌమ్య ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్ లు, రాగి జావ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మండలంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ లక్ష్మణ్, డాక్టర్ సారిక, అంగన్వాడీ సూపర్‌వైజర్, ఉపాధ్యాయ సిబ్బంది, మద్దూరి సురేష్ గౌడ్, దశరథ్, పాండు, పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ డైరెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** హైకోర్ట్ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్ర పీఏసీఎస్ డైరెక్టర్‌గా నీలారపు వేణు యాదవ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మండల నాయకులు సుందర్, భిక్షపతి గౌడ్, సోమ నర్సయ్య, సోమసుందర్, మల్లేష్, సామ్రాట్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలో చిన్న రాంచర్ల గ్రామానికి చెందిన దర్శనం ఆంజనేయులు మద్యం సేవించి పట్టుబడ్డాడన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరుచగా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సందీప నిందితునికి వారం రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారన్నారు. కావున ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు రైతులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు జనగామ జిల్లా ఉద్యానశాఖ టీజీ ఆయిల్ ఫామ్ సమన్వయంతో ఏర్పాటుచేసిన సందర్భంగా రైతులు తరలివెళ్లారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పిలుపు మేరకు రైతులు ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లారు. తరలి వెళ్లినవారిలో పాలకుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మైసిరెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, మహేందర్, సోమిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, చంద్రయ్య, నరసింహచారి, మేనేజర్ దయాకర్, అనిల్, సురేష్, ప్రశాంత్, తదితరులున్నారు.

# కూనూరులో బడిబాట ర్యాలీ

## తల్లిదండ్రుల సమావేశం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు కూనూరు ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగిందని, తదనంతరం పేరెంట్స్ మీటింగ్‌ను కూడా నిర్వహించినట్లు హెచ్ఎం మహ్మద్ పర్వాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాటం దేవేంద్ర మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ పేరెంట్స్ కమిటి అధ్యక్షులు ఎల్లాచారి, కాటం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రామమూర్తి, కవిత, సుచరిత, సురేందర్, సాయికుమార్, శ్రీనివాస్, సాంబరాజు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** జీవితంపై విరక్తి చెంది యాసిడ్ సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన కోట నారాయణ (58) గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. పక్షవాతం కారణంగా ఏ పని చేసుకోలేక పోతున్నానని, కుటుంబీకులతో అంటూ బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన నారాయణ ఈనెల 10న రాత్రి సమయంలో ఇంట్లో ఉన్న యాసిడ్ సేవించి గట్టిగా అరవడంతో కుటుంబీకులు అడగడంతో యాసిడ్ సేవించానని తెలిపాడు. చికిత్స నిమిత్తం అతన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు.మృతుడి కొడుకు రాములు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## మండలాధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** పేదల సొంతింటి కలను సాకారం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తపాస్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకంలో భాగంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తపాస్‌పల్లి సర్పంచ్ పుట్ట కనకరాజు,గురువన్నపేట,పోసాన్‌పల్లి సర్పంచ్‌లు బుదిగె జహంగీర్ గౌడ్, జెర్రిపోతుల నర్సింహులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండలంలోని కూచారం గ్రామంలో 7, 8, 9వ వార్డుల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఓపెన్ డ్రైనేజీ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ రాజనాల చిత్ర రఘు పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి గురువారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో వినియోగంలో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ప్రజాసేవ ఆదర్శప్రాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గత 40 ఏళ్లుగా మంత్రిగా, ప్రజలకు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం ప్రజాసేవలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించి 40 సంవత్సరాల ప్రజాసేవను విజయవంతంగా పూర్తి చేసుకున్న నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ మార్కెట్‌లో చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రైతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రమేష్, కృష్ణమూర్తి, వెంకన్న, రాజు, సోమేశ్వర్, మార్కెట్ జూనియర్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పురపాలిక పరిధిలోని 12, 13వ వార్డులలోని అంగన్వాడీ కేంద్రాల్లో 13వ వార్డు కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్,12వ వార్డ్ కౌన్సిలర్ చుక్క సంధ్య భీమరాజ్ పాల్గొని చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో ట్రై సైకిల్ అందజేత

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఓబులాపూర్ గ్రామానికి చెందిన కోటగిరి లింగన్న అనే వికలాంగుడికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అండగా నిలిచారు. ఈ మేరకు ఎమ్మెల్యే చొరవతో మంజూరైన ట్రై సైకిల్ ను గురువారం లింగన్నకు స్థానిక సర్పంచ్ తోట మాధురి రాజిరెడ్డి అందజేశారు. ట్రై సైకిల్ మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, స్థానిక నాయకులకు లింగన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలిశెట్టి రవి,నాయకులు దొంతుల రాజు,విజయ్,పందేన శేఖర్, తదితరులు ఉన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల ఆదాయం రూ.కోటి 74 లక్షలు

**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో మూడు రోజుల పాటు నిర్వహించిన హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవముల సందర్భరంగా వివిధ టికెట్ల ద్వారా 1కోటి 74 లక్షల 18 వేల 905 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ అంజనా రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు.లడ్డు ప్రసాదముల ద్వారానగదు 99,79,525, పులిహోర ప్రసాదములు, 15,41,380దీక్ష విరమణలు,32,66,600కేశఖండన 8,37,200 శీఘ్ర దర్శనము 17,94,200 విక్రయాల ద్వారా ఈ ఆదాయం వచ్చిందన్నారు.గత సంవత్సరము ఆదాయము కంటే ఈ సంవత్సరము సుమారు 24 లక్షల ఆదాయము అధికంగా వచ్చినట్లు ఆయన తెలిపారు .

## హమాలీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో హమాలీ కార్మికులకు గురువారం ఒఆర్ఎస్ ప్యాకెట్లను గ్రామ సర్పంచ్ మెంగాని సమత తిరుపతి ఆస్పత్రి సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు.సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎండల్లో పని చేసేటప్పుడు కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డిహైడ్రేషన్కు గురికాకుండా ఒఆర్ఎస్ ద్రావణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ సర్పంచ్ మెంగని , వార్డు మెంబర్, ఏఎన్ఎం ,ఆశా కార్య కర్తలతో పాటు పాల్గొన్నారు.

# రైతులకు అండగా పోలీస్ శాఖ

### వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రైతులు పండించిన ధాన్యం రవాణాలోను, కొనుగోలు ప్రక్రియలోను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. గురువారం ఆయన తమ్మడపల్లి గ్రామంలోని ఐకెపి, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం రవాణా కోసం రైతులు ట్రాక్టర్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. కొనుగోలు ప్రక్రియలోగానీ, రవాణాలోగానీ రైతులు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించుకునేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. అనంతరం మొండికుంటలోని శ్రీమిత్ర రైస్ మిల్లును డిసిపి సందర్శించి త్వరితగతిన అన్ లోడింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, రైతులకు అసౌకర్యం కలుగకుండా మిల్లు యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి ప్రాణం కాపాడేందుకు ఒక్కటైన బాల్య స్నేహితులు





**ప్రజాపక్షం/గూడూరు:** కాలం మారినా జీవితాలు వేరు వేరు దారుల్లో నడిచినా బాల్య స్నేహం మాత్రం చెదరలేదని గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001–2002 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు మరోసారి నిరూపించారు. తమతో కలిసి చదివి నవ్వి ఎదిగిన స్నేహితుడు మేడ సుధాకర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో అతని ప్రాణం కోసం ఒక్కటైన స్నేహితులు చివరకు అతను మృతి చెందడంతో అతని అంత్యక్రియలకూ అండగా నిలిచి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మారారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కార్లయి గ్రామానికి చెందిన మేడ సుధాకర్ గతవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001–2002 బ్యాచ్ స్నేహితులు కోలుకోవాలి అనే ఆశతో తొలి విడుతగా రూ40 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్నేహితుడి ప్రాణం నిలబెట్టాలని చేసిన వారి ప్రయత్నం చివరకు ఫలించక పోయినా సుధాకర్ బుధవారం మృతి చెందిన వార్తతో దిగ్భ్రాంతికి గురైన బాల్యమిత్రులు మరోసారి ఒక్కటయ్యారు. గురువారం జరిగిన అంత్యక్రియల కోసం సుధాకర్ కుటుంబానికి మరో రూ. 10 వేల సహాయాన్ని అందించి మొత్తం రూ. 50 వేల ఆర్థిక అండగా నిలిచారు. స్నేహం అంటే కేవలం కలిసి తిరగడం కాదు కష్టంలో తోడు నిలబడటమే నిజమైన బంధం అని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది ప్రాణాల కోసం పోరాడిన వేళలోనూ చివరి ప్రమాణంలోనూ తమ స్నేహితుడిని ఒంటరిగా వదలకుండా నిలిచిన ఈ బాల్యమిత్రులు ఔదార్యాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో గుర్రపు యాకాంబ్రం పెసరి శివ మేరెడ్డి సురేందర్ బెజ్జం కరుణాకర్ జక్కోజు రాజేందర్ కోలా శ్రీనువాస్ కామగాని నవీన్ హరికృష్ణ నాగరాజు యాకుబ్ పాషా బీరయ్య హుస్సేన్ లక్ష్మణ్ తదితర బాల్య స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తోనే మెరుగైన విద్య సాధ్యం

### ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ గిరిధర్రెడ్డి



**ప్రజాపక్షం/గూడూరు:** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య సాధ్యపడుతుందని గూడూరు మండలం విద్యాశాఖ అధికారి అడెపు సుజాత అన్నారు.గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు ప్రభుత్వ విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించే లక్ష్యంతో గూడూరు మండల కేంద్రంలో జయశంకర్ బడిబాట ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి అడెపు సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గూడూరు బాలుర ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమై బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీకి గూడూరు ఎస్ఐ గిరిధర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రోత్సాహకర సందేశం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముడు ఉపాధ్యాయులు హరిశంకర్, శ్రీనువాస్, సంధ్యారాణి, యాకలక్ష్మి , సులోచన జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్ని ప్ర భుత్వ విద్యప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు. ఈసందర్భంగా ఎంఇఒ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోతారంలో 'బడిబాట'

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని పోతారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ 'బడిబాట' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ప్రతి తల్లిదండ్రూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఎన్రోల్మెంట్ (నమోదు) పెంచాలని కోరారు.

సర్కారు బ డుల్లో ప్రభుత్వం కల్పించే ఉదయం అల్పాహారం, నాణ్యమై న మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, స్టూడెంట్ కిట్ వంటి వసతులను తల్లిదండ్రులు స ద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఊట్ల చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఎఐపిసి చైర్మన్ పద్మ, పాఠశాల ఉపాధ్యాయురాలు వి. వీణ,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాటూరి రూపయ్య కుమారుని వివాహ విందు కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, మాజీ ఎంపీపీ సోమన్న, నాయకులు రవి, సుందర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన ఎర్రబెల్లిమండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన మేకల పెద్దాపురం ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు వారి నివాసానికి చేరుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## మధుసూదన్రెడ్డికి నివాళి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి మే 13 న హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు ఆయన పార్థివ దేహాన్ని గురువారం దుంపెల్లిగూడెంలోని స్వగృహానికి తీసుకురాగా బిజెపి మండల అధ్యక్షుడు మార్న సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు రాష్ట్ర నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఏనుగు రవీందర్ రెడ్డి తక్కళ్లపల్లి దేవేందర్ రావు మద్దినేని తేజరాజు మెరుగు సత్యనారాయణ కర్ర సాంబశివ రెడ్డి అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి వలపదాసు రవిశంకర్తో పాటు పలువురు నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

### వంగ రవి యాదవ్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని ములుగు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ పిలుపునిచ్చారు గురువారం గోవిందరావుపేటలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు మంత్రి సీతక్క జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని జెడ్పీటీసీని గెలిచి మంత్రి సీతక్క కు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం ఉచిత ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్లో 2026,27 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ఉచిత ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది.(గ్రూపులు: ఎంపిసి, బైపిసి,సిఇసి, ఎసిఇ(ఇంగ్లీష్ మీడియం) ఫీజు ఉచితం (ఆన్లైన్ దరఖాస్తు మాత్రమే)వెబ్సైట్: టిజిఎమ్ఎస్ అడ్మిషన్ పోర్టల్ కళాశాలలో పత్రాలు ఇవ్వనవసరం లేదుబాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యం ఉంది.మంథని,ఓదెడు, గోదావరిఖని నుండి బస్సు సౌకర్యం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రారంభ తేదీ: 13.05.2026చివరి తేదీ: 25.05.2026మొదటి లిస్ట్ విడుదల: 26.05.2026 మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్: 9640234058 కోటేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ సంప్రదించాలన్నారు.